# ముకుంద మాల



ఆచార్య సముద్రాల

# ముకుంద మాల

డాక్టర్ ఆచార్య సముద్రాల

అల్లిక

కులశేఖర ఆళ్వార్




త్రిజగన్మోహన నీల కాంతి తనువుద్దీపింప, ప్రాభాత నీ

రజ బంధుప్రభమైన చేలము పయిస్ రంజిల్ల నీలాలక

వ్రజ సంయుక్తముఖారవిందమతి సేవ్యంబై విజృంభింప మా

విజయుం చేరెడు వన్నెకాడు మది నావేశించు నెల్లప్పుడుస్

శ్రీమదాంధ్ర మహా భాగవతము

## Contents

ముందుగా ఒక మాట: ........................................ 6

మొదటి శ్లోకము........................................ 10

రెండవ శ్లోకము ........................................ 13

మూడవ శ్లోకము ........................................ 17

నాల్గవ శ్లోకము ........................................ 22

ఐదవ శ్లోకము ........................................ 25

ఏడవ శ్లోకము........................................ 31

ఎనిమిదవ శ్లోకము........................................ 35

తొమ్మిదవ శ్లోకము ........................................ 38

పదవ శ్లోకము ........................................ 40

పదకొండవ శ్లోకము ........................................ 45

పన్నెండవ శ్లోకము........................................ 49

పద మూడవ శ్లోకము ........................................ 52

పదునాల్గవ శ్లోకము ........................................ 56

పదునైదవ శ్లోకము ........................................ 57

పదహారవ శ్లోకము ........................................ 60

పదహేడవ శ్లోకము........................................ 63

పదు నెనిమిదవ శ్లోకము........................................ 67

పందొమ్మిదవ శ్లోకము ........................................................................ 71

ఇరవయ్యవ శ్లోకము........................................................................ 74

ఇరవైఒకటవ శ్లోకము ........................................................................ 79

ఇరవై రెండవ శ్లోకము........................................................................ 82

ఇరవై మూడవ శ్లోకము ........................................................................ 89

ఇరవైనాలుగవ శ్లోకము........................................................................ 94

ఇరవై ఐదవ శ్లోకము ........................................................................ 98

ఇరవై ఆరవ శ్లోకము........................................................................ 101

ఇరవై ఏడవ శ్లోకము ........................................................................ 105

ఇరవై తొమ్మిదవ శ్లోకము........................................................................ 111

ముప్పైవ శ్లోకము ........................................................................ 114

ముప్పై ఒకటవ శ్లోకము ........................................................................ 116

ముప్పై రెండవ శ్లోకము ........................................................................ 121

ముప్పై మూడవ శ్లోకము ........................................................................ 124

ముప్పైనాల్గవ శ్లోకము........................................................................ 128

ముప్పై ఐదవ శ్లోకము ........................................................................ 130

ముప్పై ఆరవ శ్లోకము........................................................................ 133

ముప్పై ఏడవ శ్లోకము........................................................................ 135

ముప్పై ఎనిమిదవ శ్లోకము........................................................................ 136

ముప్పై తొమ్మిదవ శ్లోకము ........................................................................ 138

నలభయ్యవ శ్లోకము. .......... 140

నలభై ఒకటవ శ్లోకము .......... 141

నలభై రెండవ శ్లోకము .......... 143

# ముందుగా ఒక మాట:

ఇది వ్రాయటానికిముందు మాట కాదు. వ్రాత పూర్తి అయ్యాక చదవ బోయే వారికి రచయిత ముందుగా చేసే మనవన్న మాట. నాకున్న భాష పాటవము చాలా కొద్ది. భక్తి భావములో అ, ఆ లు కూడా పూర్తి చేయని వాడిని. పని మొదలు పెడితె నేను తోదుంటానన్న ముకుందుని మాట నమ్మి (ఈ మాట ఆయన యాభై ఏళ్ళ నుంచీ చెప్తున్నాడు) ఈ సాహసానికి పూనుకున్నాను. అన్న మాట నిలబెట్టుకున్నాడు. నా చేత వ్యాఖ్య పూర్తి చేయించాడు. ఇందులో తప్పులన్నీ నావి ఆయనమటుకూ ఒప్పుల కుప్పే (వయారి భామ ఉన్నా లేకున్నా). ఇది నా ప్రజ్ఞా ప్రాభవము చూపించటానికుద్దేశించినది కాదు. కృష్ణ, ముకుందా, మురారీ అని పరమాత్మను కొలిచే భక్తులకు సేవ గానే వ్రాసాను. వారు స్వీకరిస్తే ధన్యుడిని.

నాకు మూడు నాలుగేళ్ళ వయసులో మా అమ్మమ్మ గారు ముకుంద మాల విని (అని) పించారు. ఎందుకో తెలియదు, దాని మీద అమిత అభిమానము పుట్టింది. జీవిత విధానము రీత్యా, వృత్తిరీత్యా, గణితాభ్యాసము, బోధన, పరిశోధన లలో పడి, అరవై ఏళ్ళు గడిచాయి. . ఈ సమయములో నిత్యము గీత చదివే వాడిని. ఉపనిషత్తులు చదివాను. మతములకు దూరముగానే ఉన్నాను. బుద్ధి తెలిసాక ధర్మానికి మతానికి తేడా కనుపించింది. దేవుడొకడైనపుడు మతాలు ఆ దేవుడే ప్రసాదించినవైతే వేరు వేరుగా ఎందుకున్నాయి అన్న ప్రశ్న వచ్చింది. శోధన మొదలు పెట్టాను. పూర్తి సమయము కేటాయించడానికి వృత్తి అడ్డయ్యింది. రిటైర్ అయినాక సమయమంతా ఈ విషయానికే వినియోగించాను. ఫలితము చిన్నప్పటి నేస్తము ముకుంద మాల తో పునః పరిచయము. ఆ దివ్య కావ్యాన్ని కొన్ని కట్టు బాట్లకూ నమ్మకాలకూ అతీతముగా దర్శించాలని, మూడేళ్ళ క్రితము భగవద్గీత అనే వెబ్ గ్రూప్స్ సైట్ లో ధారా వాహికముగా ఆంగ్లములో ప్రచురించాను. కొంత రెస్పాన్స్ వచ్చింది. కులశేఖరుల వంశజురాలొకామే ప్రతీ అక్షరమూ చదివి తప్పులు దిద్ది సలహాలిచ్చింది. అది స్ఫూర్తిగా తీసుకొని క్రైస్తవమును సనాతన ధర్మముతో సంధాన పరచే యత్నము గా కాప్టిక్ గీత అని ఇంగ్లీషు లో వ్రాసాను. అది వ్రాసాక అనిపించింది భగవద్గీత

కూడా నవతరానికి నచ్చే విధముగా వ్యాఖ్యానించాలని. all time working manual of living - bhagavad gita వ్రాసాను. చాల తృప్తి కలిగింది. తోయమజోపనిషత్ అని కాప్టిక్ గీత రెండవ భాగాని పూర్తిచేసాను. అది పూర్తిఅవుతుండగా, మా ఆవిడ జయశ్రీ, ఏలూరు వాసి డా. గుడిపాటి లలిత గారు, మీరు ఇంగ్లీషులో వ్రాసిన ముకుంద మాలను తెలుగులో వ్రాయమని నా లోపాముద్రితములు (అనగా నా లోపము వల్ల అముద్రితము లని) తెలిసినా చెప్పారు. అదే సమయములో కాకినాడ పుర ప్రముఖులు శ్రీ వీరభద్ర రావు గారు, ప్రత్యేకముగా ఒక మనిషిని పంపి, ఇదే మాటే చెప్పారు. సమయానికి నా ఒడి పడి (లాప్ టాప్) లోకి బరహ అన్న ట్రాన్స్లిటరేషస్ సాఫ్ట్ వేర్ దౌన్లోడ్ చేసుకున్నాను. (చదువుల)అమ్మ తోడు, నను కన్నయ్య తోడు, అన్నిటికీ నీవే నాతోడు అని మొదలు పెట్టాను. ఇది ఆంగ్లము లో వ్రాసినదానికి భాషాంతరీకరణము కాదు. మూడేళ్ళలొ మొగ్గలు పిందెలయ్యాయి, కాయలు పండ్లయినాయి. కాస్తో కూస్తో ఆ పక్వము, పాకము ఇందులో చోటు చేసుకున్నాయి. ఇదీ ఈ తెలుగింటి మాల పుట్టు పూర్వోత్తరాలు. నన్ను ఉత్తేజ పరిచిన ఉత్తమార్ధాంగి, బెటర్ హాఫ్ జయశ్రీ, నేను ఈ పనిలో నిమగ్నమైనా ఒక్క కంప్లైన్ట్ లేకుండా అన్ని సౌకర్యాలు చూడటమే కాక, చదివి సలహాలిచ్చి, ఈ వ్రాతను వాచయోగ్యముగా చేసింది. కృతజడినంటే చాలా తక్కువ. కులశేఖర వంశజులు తిరువనంత పుర వాస్తవ్యులు ఝాన్సీ లక్ష్మి గారికి లలిత గారికీ, వీరభద్ర రావు గారికీ కృతజడిని.

కొన్ని విషయాలు మాథ్స్, అధ్యాత్మికాలు చాలా సీరియస్ గా నే చెప్పాలనే పైఖరి నాకు నచ్చదు. ఏ విషయమైనా కాస్త తేలిక హృదయముతోనే మనసుకు బాగా ఎక్కుతాయని నా నమ్మకము. ఆ ధోరణి ఇందులో కనుపిస్తూంది. ఝాన్సి లక్ష్మిగారికీ శైలి నచ్చ లేదు. భగవానుడు అతి సీరియసైన భగవద్ గీత చెప్పటము ఎట్లామొదలు పెట్టాడో చూడండి ప్రహసత్ అంటే నవ్వులకు దేవుడైన నవ్వు తో నే చెప్పాడు. నా నలభై మూడేళ్ళ గణిత బోధనలో హాస్యశూన్యలాస్యమెప్పుడూ చేయలేదు. గీతమంటే బోధ, ఆ గీతముతో కూడినదే సంగీతమని, హితవు చెప్పేదే సాహిత్యమనీ నా నమ్మకము. ఆ సాహిత్యము సినిమాదయినా నాకు స్వీకారమే. ఈరచనలో సినిమా హితవులు చాల సార్లు వడ్డించాను. పూర్వాచార పరాయణులకిది హితవు కాక పోతే వ + అరిష్టము = వారిష్టము.

ఇందులో చాలా భావాలు కీశే శ్రీభాష్యం అప్పలాచార్యులు, విద్వత్ శిఖామణి రామ చంద్రాచార్యుల సార్ధక తనుజులు, సింహాచల దేవస్థాన అర్చక స్వామి  శ్రీ రాజగోపాల ఆచార్యులు చవి చూపినవే. కొన్ని మటుకూ నా స్వంతమే; ముఖ్యముగా నేను జాతకుల విభజన నంగీకరించను. ఈ విషయములో భారతాది ధర్మ శాస్త్రములు, గీతాది ఉపనిషత్ వాక్యములే ప్రామాణికములని నా నమ్మకము, స్మృతులు శ్రుతి భ్రంశములని. అక్కడక్కడా వీలైన చోటులలో ఈ భావము ప్రస్ఫుటము చేయటానికి వెనుకాడలేదు.

# సమర్పణ

**నాకు ముకుంద మాల నెల్లూరులో పరిచయము చేసిన**

**ప్రస్తుత వైకుంఠ వాసి**

**మా అమ్మమ్మ**

**బెల్లంకొండ రాఘవమ్మ**

**ద్వారా,**

**నెల్లూరు సీమలోనే చల్లంగ శయనించి, ఆనంద దాయకుడైన వైకుంఠ నాయకుడు**



**శ్రీరంగనాయకునికిది**

**అంకితము**

**ఆచార్య సముద్రాల వేంకట కృష్ణ**

# మొదటి శ్లోకము

రెండువేల ఏళ్ళకు పూర్వము, ప్రస్తుత కేరళ లోని ఒక ప్రాంతానిని చేర వంశపు రాజులు పాలించే వారు. వారిలో 12 వ చక్రవర్తి ధృడవ్రతుడు. అనగా ఆయన వర్తన ప్రవర్తన ధృడముగా ఉండేదని. వీరి రాజ ధాని మహోదయ పురము, ఇప్పటి కడుఇంగల్లూరు. ఈయన కుమారుడు కుల శెఖరులు. కుల శెఖరులు  ఆయన పూర్వీకుల వలెనే విష్ణు భక్తుడు. ఘుట్టినప్పటి నుంచి భగవత్ సేవ, భాగవత సెవ మీదే ఆసక్తి హెచ్చు. తండ్రి తరువాత విధిగా గద్దెనెక్కినా, ప్రజలకు రాజు గా కాక, వారు నియమించిన సేవకుడు గా, పరమాత్మకు బంటు రీతి మెలిగే వాడు. అందువల్ల ప్రజలతొ కలిసి పొయినాడు, రాజ్యానికె గాక వారి ప్రెమ అభిమానాల కు కూడ వారసుడయ్యడు.

కుల శెఖరుల వారు ఇజ్రాయెల్ లొని జీసస్ కు, పెరియ ఆళ్వారులు అని ప్రసిద్ధి గాంచిన ఆండాళమ్మ (పెంపుడు) తండ్రి విష్ణు చిత్తునికి సమకాలీనులు. ఈ కులశెఖర చక్రవర్తి కూడ ఒక ఆళ్వారు గా గుర్తు పొందినారు. ఆళ్వారు అనగ పరమాత్మని, ఆయనకు సంబంధించిన ఏ వస్తువునైన ప్రెమించుతూ, ఆ ప్రెమలొ మునిగిన వారని అర్ధము. ఫరమాత్మకు సంబధించనిది ఏది లేదు గనక, వారి ప్రెమ సర్వ సృష్టికి అర్పితము, అపరిమితము. ఆ ప్రెమోద్వెగము లో వారు పొందిన అనుభూతులు గానామృత మై వెలు వడుతాయి. వారిని భగవత్ లయ బద్ధము గా నర్తింప చేస్తాయి.

ఋషులకు ఆళ్వారులకు చిన్న తెడా ఉంది. ఒక్కొక్క ఋషి పరమాత్మను తెలుసుకోవదానికి, చేరుకోదానికి, మార్గమ్ సాధనము వెతుక్కొని, సఫలుడు అవుతాడు. అందు వల్ల, ఒక ఋషి మార్గము ఇంకొక ఋషి మార్గము వెరు వెరు గా ఉండవచ్చు. ఓక్కొక ఋషి పన్థా పై ఆ ఋషి ముద్ర నిలిచి ఉంటుంది. మరి ఆళ్వారులంటె, ఈ పూర్వాభ్యాసము ముందు జన్మలలోనే పూర్తి చేసిన వారు, వీరి గురించి అన్నట్టుగా, శ్రీ కృష్ణుడు ఈలా

అన్నాడు:

*అథవా యోగినామ్ ఏవ కులే భవతి ధీమతామ్*
*ఏతత్ ఇతి దుర్లభమ్ లోకే జన్మ యదీదృశమ్* 6.42, భగవత్ గీత

ఆళ్వారుల దృక్పథము

*సర్వ భూతస్థమ్ అత్మానమ్, సర్వ భూతాని చ ఆత్మని*
*ఈక్షతే యోగ యుక్త ఆత్మ, సర్వత్రః సమ దర్శనః 6.29, భగవత్గీత*

అన్నట్టు గా ఉంటుంది. "జ్ఞాన నేత్రమ్ తో మాత్రమె చూడగలమ్" అని అందరూ అనుకునే పరమాత్మను, వీరు సృష్టిలొని ప్రతి వస్తువులోను మామూలు కళ్ళతొ చూడగలరు. వారు జన్మ రాహిత్యము కొరకు భగవంతుని అర్ధింఛరు. వారికి జన్మకు సంబంధము లెదు. ఆందుకేనేమొ విశిష్టాద్వైతపు ఆళ్వారులు అన్ని కులాల (జన్మల) నుంచి ఉన్నారు, ఆడ మగ తేడా కూడా లెదు. ఆళ్వారులు మొత్తము 10+2=12 మంది. వారు, భూత, సర, మహత్ యోగి, భట్ట నాధ, భక్తి సార, కులశెఖర, యోగి వాహన, భక్తాంఘ్రిరేణు, ఫరకాల యతీంద్ర పరాంకుశ. వీరే గాక, ఆండాళ్ (గోదా) మధుర కవి, వారి భక్తి, ప్రపత్తులతో భగవానుని, భగవత్పాదులను మెప్పించి ఆళ్వారులు ఐనారు.

ఇందులో పరాంకుశుల వారు శూద్ర సంతతి వారు. (శ్రుతి భ్రంశమైన) స్మృతి పరంగా భక్తినుంచి కూడ నిషెధింప బడిన వారు (చూడండి, బాదరాయణ స్మృతి లో ’అప శూద్రస్య అధికరణవిరొధాత్’ అన్న సూత్రము). ఐనా విశిష్తాద్వైతమ్ లో వారు ఆచరణీయులు, అనుసరణీయులు, పూజనీయులు. పరకాల వారి జన్మ తెలియదు కానీ, మ్లెచ్ఛులు అని అంటారు. మ్లెచ్ఛులు అనగా మధ్య ప్రాచ్య సంపర్కులు అని స్థూలము గా అనవచ్చును. అప్పటికి, క్రైస్తవము, ఇస్లాము రానందున, మ్లెచ్ఛ అనగా, బాబిలొనియన్లని గాని, జ్యూస్

(యూదులు) అని గాని చెప్పవచ్చు. వారు కూడ విశిష్ట అద్వైతము లో పరమ పూజ్యులు ఐనారు. యోగివాహనులు, ప్రస్తుతపు షెడ్యూలు కులము వారు, భక్తి సారులు మేదరి వారు, కుల శేఖరులు క్షత్రియులు, అన్నిటిని మించి, ఆండాళమ్మ, ఆడది, అందులోను, తులసి వనము లో అనాధ గాను, పుట్టు పూర్వోత్తరాలు తెలియని పిల్ల గా దొరికినది. మహాత్ముడైన, విష్ణు చిత్తులవారు (ఆళ్వార్ కనుక) కుల గోత్రాలకు అతీతము గా ఆండాళమ్మను, పెంచి, సకల శాస్త్రాలు (స్త్రీ అన్న వ్యత్యాసమ్ చూపక) నేర్పి, ఘరంధాముని కి సమర్పించారు. ఇది విశిష్టాద్వైతము యొక్క సారాంశము, వైశిష్టత, తత్త్వము కూడా.

మానవ సంఘము లొ తెలివి తెటలు మనిషి మనిషి కి మారుతుంటాయి. కానీ, సగటు తెలివి అనెది సంఘపు నియమాలను బట్టి ఉంటుంది. కులశేఖరుడు, ప్రస్తుత కాలము మనిషి అయి ఉంటే, ఆయనను, వెర్రివాడనో, పిచ్చి అనో, సైకిక్ అనో ఏదో అట్లాంటి పేరు వచ్చేది. ఎందుకంటె, ఆయన రాజైనా బంటు లాగ ఉండేవాడు. ఐదేళ్ళకొకసారే కనుపించె ఇప్పటి పాలకుల లాగ కాక, ప్రజల తొటి, ప్రజల లోను కలిసె వాడు. ఎప్పుడెప్పుడు, అధికారమ్ వదలి, శ్రీరంగము చెరి, అక్కడ గుమి కూడిన విద్వత్ జనులతొటి, వారి సేవలొ, నియత జీవితము గడుపుతూ, రంగేశుని చక్కంగా సెవించి సాధించాలని ఉవ్విళ్ళూరని క్షణము లేదు.

ప్రజా సేవ లేక పాలనము అతనికి కర్తవ్యము. భక్తి ఎంత పక్వము ఐతె, కర్తవ్య పాలన అన్త ధృడతరమ్ ఔతుంది. అసలు కర్తవ్య పాలనమే కదా భక్తి అర్ధము. ఆ దీక్ష, కులశెఖరుని శ్రీరంగమ్ చెరనీయక, సింహాసమునకు కట్టి వేసింది. ఆ స్వామి కి ప్రజలు భృత్యులు, వారికి ఈయన భృత్యుదు, భృత్యస్య భృత్య అని కాలమ్ కొనసాగనిచ్చాడు ఆ రాజఋషి. ప్రతిదినము, "నేను ఈ దినము రంగ యాత్రకు వెళ్ళటము ఖాయము" అనటము; ప్రజలు మంత్రులు, సామంతులు ఎవరినో ఒక భాగవత ఉత్తముని రాజ్యము లోనికి తీసుక రావటము, ఆ భగవత్పాదునికి సెవలొ రాజు యాత్ర ఆ దినమునకు మానడము పరిపాటి అయ్యింది.

తర తరాలుగ, ముకుంద మాల అధ్యయనమ్ చేసేవారు ఈ అంశము ద్వారానే, కులశేఖరుని ఔన్నత్యము చాటి చెప్పేవారు. అందుకే ముకుందునికి సమర్పించె మాల లొ మొదటి పూవుగా ఈ శ్లోకము ఉంచ పడినది. దీని భావము:

ఏ నగరమందు, ప్రతి దినము, రంగ యాత్రకు సన్నహాలు జరుగుతూ ఉంటయో, అ నగరపు రాజైన కులశేఖరునికి (ముకుంద మాల చదువ బొయె) నేను శిరసా నమస్కరిస్తున్నాను.

శ్లోకము

*ఘుస్యతె యస్య నగరె రఙ్గ యాత్రా దినే దినే*

*తమ్ అహమ్ శిరసా వన్దే రాజానామ్ కులశేఖరమ్*

## రెండవ శ్లోకము

ఎవరికైతె తను మాల కడుతున్నాడో, ఆ దివ్య పదార్థాన్ని, ఆయన ఎట్లా స్మరిస్తున్నాడో, ఎట్లా ఊహించుకొన్టున్నాడొ? కఠొపనిషద్ అంటుంది:

నాయమ్ ఆత్మా ప్రవచనేన లభ్యో
న మేధయా, న బహునా శ్రుతెన
యమేవైష వృణుతే తేన లభ్య
స్తాస్యైష ఆత్మా వివృణుతే - ద్వితీయ వల్లి, 23

అంటే, ఆత్మ (లేక పరమాత్మ) కెవలమ్ వేద పఠనము వల్ల తార్కిక తెలివి తేటల వల్ల, భజనలు, ప్రవచనాలు వినటమ్ వల్ల, ఇష్టా పూర్తాల వంటి "పుణ్య" కార్యాలు చేయటమ్ వల్ల

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Acharya+Samudrala+Mukunda+Mala**

* * *